8వ పాఠం నవంబరు 13-19

# జీవమును కోరుకొనుడి

సబ్బాతు మధ్యాహ్నము ఆగష్టు 13

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : ఆది 2:8,9; రోమా 6:13; 1యోహాను 5:12; ద్వితీ 30:1-20; రోమా 10:6-10; ద్వితీ 4:19; ప్రక 14:6-12.**

**కంఠతవచనం : "నేడు జీవమును మరణమును, ఆశీర్వాదమును, శాపమును నీ యెదుటను ఉంచి భూమ్యాకాశములను మీ మీద సాక్షులుగా పిలుచుచున్నాను. కాబట్టి నీవును నీ సంతానమును బ్రతుకునట్లు జీవమును కోరుకొనుడి" (ద్వితీ 30:19,20).**

ఎల్లప్పుడు ఒక విషాదమైన వృత్తాంతము మనముందు ఉంటుంది. ఈ విషయములో 22 సం॥వయస్సు కలిగిన ఒక స్త్రీ ప్రాణాంతకమైన వ్యాధితో బాధపడుచున్నది. ఆమెకు మెదడులో (కణితి) గడ్డ ఏర్పడినది. ఎన్నో అద్భుతాలను సృష్టించుకున్న నవీన వైద్య విధానము అందుబాటులో ఉన్నప్పటికి ఆమె మరణించే వరకు ఆమె ఎదుర్కొనుచున్న బాధను పొడిగించడం తప్ప స్వస్థత పొందే అవకాశాలు లేవని తేల్చి చెప్పేసారు. అయితే ఈ యౌవన స్త్రీ "సాండీ" మరణించుటకు ఒప్పుకొనుట లేదు.

అందుకు తగినట్లుగా ఒక ప్రణాళికను వేసుకొని ఆమె మరణించిన తరువాత ఆమె తల భాగమును మిక్కిలిగా చల్లబర్చి ఘనీభవించునట్లు (గడ్డకట్టునట్లు) చేసి పెద్ద తొట్టెను ద్రవనత్రజనితో నింపి దానిలో ఆమె మెదడు యొక్క నిర్మాణమును గూర్చి పరిశోధనలు చేయుటకు వీలుగా 50 సం॥, 100 సం॥ భద్రపర్చి భవిష్యత్తులో ఆమె శరీర భాగము ఉపయోగపడాలని కోరుకున్నది.

ఇక్కడ విచారకరమైన విషయమేమిటంటే ఆ యౌవనస్తురాలు దేని కొరకు నిరీక్షించుచున్నది? బహుశః ఆమె ఎన్నుకొనిన అంతము ఆమెకు ఉపయోగపడేది కాకపోవచ్చును. అందునుబట్టి "సాండీ" జీవిత వృత్తాంతము విచాకరమైనదిగా ముగిసినది.

మనము మన అధ్యయనమును ద్వితియోపదేశకాండములోనే కొనసాగించుచుండగా జీవితములో ఏవిషయాలను ఎన్నిక చేసుకుంటున్నామో ఒకసారి చూచుకొనవలసిన అవసరమున్నది. దేవుడు మనలను సృజించాడు. మన జీవితావసరములను తీర్చుచున్నాడు. మనలను జీవమును కోరుకొనమని ఆహ్వానించుచున్నాడు.

– నవంబరు 20, సబ్బాతు దినమున ఈ వారము పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుడి.

ఆదివారం నవంబరు 14

## జీవ వృక్షము

మనము ఇక్కడ ఉండాలని ఎవరమూ అడగలేదు కదా? మన తల్లిదండ్రులెవరో ఎప్పుడు, ఎక్కడ పుట్టామో, ఏవిధముగా ఉనికిలో ఉన్నామో ఇవన్నియు కూడా ఎంచుకుంటే జరిగినవికాదు.

ఆదాము మరియు అవ్వకు కూడా ఆవిధముగానే జరిగింది. ఒక పర్వతము, ఒక బండ, ఒక ఆకు ఇవేవియు కూడా దేవుని ద్వారా సృష్టించబడాలని అడగలేదు లేక ఎన్నిక చేసుకోలేదు. మానవులముగా మనకు ఒక ఉనికిని ఇవ్వడమే కాకుండా ఒక రాయి కూడా ఉనికిలో ఉంటుంది, మరియు మనకు జీవమునివ్వడమే కాకుండా (ఒక అమీబాకు కూడా జీవముంది) దేవుని స్వరూపమందు సృష్టింపబడి హేతుబద్ధముగా ఆలోచించగల స్వతంత్ర జీవితమును కూడా అనుగ్రహించెను. అయితే యేసును బట్టి మరియు సిలువ మీద ఆయన మరణించుటను బట్టి ఆయన ద్వారా మనము ఉనికిలో ఉండుటకు అనగా జీవము కలిగి జీవించుటకు, నిత్యజీవమును పొందుటకు మనము ఎన్నిక చేసుకొనవచ్చును.

**ఆది 2:8,9, 15-17 మరియు ఆది 3:22, 23 చదువుడి. తన ఉనికిని గురించి దేవుడు ఆదామునకు ఇచ్చిన రెండు అవకాశములు ఏమిటి?**

"ఏదెను తోట మధ్యలో జీవవృక్షమున్నది. జీవమునకు నిత్యత్వమును ప్రసాదించగలిగే అధికారము దాని ఫలమునకున్నది. ఆదాము గనుక దేవునికి విధేయత కలిగియుండిన యెడల, ఆ చెట్టు యొక్క ఫలమును నిరంతరము అనుభవించుటకు అతనికి అవకాశము యుండెడిది మరియు ఆదాము శాశ్వత కాలము జీవించియుండెడివాడు. అయితే అతడు పాపము చేసినప్పుడు జీవవృక్షముతో ఎటువంటి సంబంధము లేకుండా వేరు చేయబడినవాడు తద్వారా అతడు మరణపాత్రుడయ్యాడు. మరణించడము అనునది పాపమునకు వచ్చు శిక్షయైయున్నది. అది దైవ సంబంధమైన శిక్ష. ఆ శిక్ష ప్రకారము జీవము పూర్తిగా నిర్మూలమై పోతుంది. అందువలననే మానవుని యొక్క మరణమును గురించి మాట్లాడుచూ "ఏలయనగా, నేలనుండి తీయబడితివి, నీవు మన్నే గనుక తిరిగి మన్నై పోదువని చెప్పెను" -ఎలెన్ జి వైట్, మహా గొప్ప సంఘర్షణ, పుటలు 532, 533.

ఆవిధముగా <u>మొదటి</u> నుండి బైబిలు మనకు రెండే అవకాశములను చూపించుచున్నది. ఒకటి- నిత్యజీవము. ప్రథమమందు నిత్యజీవము కలిగినవారమైయుండాలి. <u>రెండవది</u> శాశ్వత మరణము. ఒక విధముగా మనము శూన్యములో నుండి వచ్చితిమి గనుక దానిలోనికి తిరిగి వెళ్ళిపోవడమే మరణమంటే అర్థము.

ఇక్కడ "జీవ వృక్షము"ను గూర్చి ఒక ఆసక్తికరమైన విషయముంది. అదేమంటే జీవవృక్షము నిత్యత్వమును అనుగ్రహిస్తుంది అని లేఖనము చెప్పుచున్నది. ఆ విషయము బైబిలులోని మొదటి గ్రంథమందును బైబిలులోని చివరి గ్రంథమందును కనిపించుచున్నది.

ప్రకటన 2:7; 22:2, 14 చదువుడి. పాపము ప్రవేశించుట వలన జీవవృక్షమునకు దూరమైపోయాము. అదేవిధముగా పాపము యొక్క సమస్య చివరికి పూర్తిగా తీరిపోయినపుడు జీవవృక్షము యొద్దకు తిరిగికొనిపోబడుదుము.

**మనము అనుదినము తీసుకునే నిర్ణయాలు జీవము కొరకా లేక మరణము కొరకా? ఆలోచించుడి.**

**సోమవారం** **నవంబరు 15**

## మధ్య మార్గము లేదు

బైబిలంతటిలోను రెండింటిలో ఏదో ఒక దానిని ఎన్నుకొనవలసియున్నట్లు చూడగలము.

ఈ క్రింద ఇవ్వబడిన వాక్యములను చదువుడి. ఈ వాక్యములలో బహిరంగముగా గాని లోలోపలగాని ఉన్న రెండు అవకాశములు ఏమిటి? ఆ రెండు అవకాశములు ఏవిధంగా చూపించబడినవి.

యోహాను 3:16 ..............................................................

ఆది 7:22, 23 ..............................................................

రోమా 6:23 ..............................................................

రోమా 8:6 ..............................................................

1 యోహాను 5:12 ..............................................................

మత్తయి 7: 24-27 ..............................................................

చివరిగా మానవులకు మధ్య మార్గము అంటూ ఏమియులేదు. మహా సంఘర్షణ పూర్తి అయ్యేసరికి పాపము, సాతాను, దుర్మార్గము, అవిధేయత మరియు తిరుగుబాటు అన్నియు కూడా తుడిచివేయబడును. అది సంభవించిన తరువాత మనలో ప్రతి ఒక్కరు దేవుడు ఈ లోకమును సృష్టించకముందు ఆదియందు ఏమి నిర్ణయించెనో అనగా శాశ్వత జీవమును వ్యక్తిగతముగా పొందబోవుచున్నాము లేక నిత్యమరణమును ఎదుర్కొనబోవుచున్నాము.

ప్రభువు వచ్చినపుడు అట్టివారు ఆయన సముఖము నుండియు ఆయన ప్రభావమందలి మహిమనుండియు పారదోలబడి నిత్య నాశనమును దండన పొందుదురు (2థెస్స 1:9).

మన భవిష్యత్తు ఏమైయున్నది? దీనికి జవాబు మన మీదే ఆధారపడి యున్నది. మనముందు ఎన్నిక చేసుకునే అవకాశము ఉన్నది. జీవము లేక మరణము ఈ రెండింటిలో ఏదో ఒక దానిని ఎంచుకొనవలసియున్నాము.

**శాశ్వత జీవము లేక శాశ్వత మరణమునకు సంబంధించి నరకములో మనుష్యులు నిరంతరము కాల్చబడుతూ మరియు శ్రమలకు గురి చేయబడుతూ ఉంటారనునది బైబిలు**

సత్యము కాదనే విషయము ఒక ఓదార్పును కలుగజేసే సత్యమైయున్నదా? నిత్య నాశనమునకు పాత్రులైనవారు నిత్యము బాధింపబడుదురు అనే విషయము నిజమైతే అది దేవుని యొక్క స్వభావమును గూర్చి ఏమి వివరిస్తుంది?

మంగళవారం నవంబరు 16

## జీవము మరియు మేలును మరణమును మరియు కీడును, ఆశీర్వాదమును మరియు శాపమును

ఇశ్రాయేలు ప్రజలు ప్రభువైన యెహోవాకు అవిధేయులై నిబంధన వాగ్దానములను మీరిన యెడల ఏమి సంభవిస్తుందో ద్వితియోపదేశకాండము చివర భాగములో వివరించబడినప్పటికి ద్వితియోపదేశకాండము 30వ అధ్యాయము ఒక వాగ్దానముతో ఆరంభమైంది. దాని ప్రకారము ప్రజలు దేవునికి అవిధేయత చూపించుట వలన వారు పరాయి దేశమునకు బానిసలుగా వెళ్ళగొట్టబడినప్పటికి దేవుడు వారికి వాగ్దానము చేయబడిన దేశములోనికి తిరిగి వారిని రప్పిస్తానని చెప్పెను. అనగా వారు మారుమనస్సు పొంది వారనుసరిస్తున్న దుర్మార్గపు మార్గముల నుండి తొలగిపోయినయెడల మరలా వారిని జ్ఞాపకము చేసుకొని ఆయన దీవెనలను అనుగ్రహిస్తానని చెప్పెను.

**ద్వితి 30:15-20 చదువుడి. ఇక్కడ పురాతన ఇశ్రాయేలుకు ఇవ్వబడిన అవకాశములేమిటి? బైబిలంతటిలో చూపించబడిన విషయాలు ఆ అవకాశములు ఏవిధముగా ప్రతిబింబిస్తున్నాయి?**

ప్రభువైన యెహోవా చాలా స్పష్టముగా ఉన్నాడు. వారికున్న రెండు అవకాశములలో ఒక దానిని యెహోవా (యావెహ్) వారి ముందుంచాడు. ఉదా: ఏదెను వనములో ఆదామవ్వలకు ఆయన ఏమి చేసాడు? హెబ్రీ భాషలో మేలునకు (టావ్) అని కీడునకు (రా) అని ద్వితి 30:15లో పేర్కొనబడినవి. అవే పదములను ఆదికాండములో మంచిచెడ్డలు తెలివినిచ్చు వృక్షమును గురించి వివరించినప్పుడు మంచి (టావ్) అనియు చెడుకు (రా) అని వ్రాయబడెను. ఇక్కడ ఈ రెండింటికి మధ్యస్థముగా వేరొక మాట లేదు. వారు దేవునిని సేవించి జీవమును కలిగియుంటారు లేక వారు మరణమును ఎన్నిక చేసుకొందురు.మనకు కూడా అదే సిద్ధాంతము వర్తిస్తుంది.

జీవము, మేలు, ఆశీర్వాదమునకు వ్యతిరేకముగా ఏమున్నవి? మరణము, కీడు, మరియు శాపములున్నవి. అయితే దేవుని వాగ్దానము ప్రకారము నిజముగా వారికి కేవలం మేలును, జీవమును మరియు ఆశీర్వాదములను అనుగ్రహిస్తానని చెప్పినను, వారు ఆయనకు విరోధముగా ప్రవర్తించిన యెడల ఆయన యొక్క ప్రత్యేకమైన కాపుదల వారికుండదు. కాబట్టి వారి ప్రవర్తనకు తగిన స్వాభావికమైన ఫలితమైన కీడు. శాపములు సంభవిస్తాయి.

మనము ఈ పాఠమును ఏవిధముగా అర్థము చేసుకున్నప్పటికి దేవుడు తన ప్రజలకు మేలు కలుగుటకై రెండింటిలో ఒక అవకాశమును వారికిస్తున్నాడు. ఆయనకు విధేయులై

ఆశీర్వాదములు పొందండి లేక అవిధేయులై శాపాలను పొందండి. ఈ విషయము చాలా స్పష్టముగా చెప్పబడెను. మానవుడు తనకు అనుగ్రహించబడిన స్వేచ్ఛా చిత్తమును ఏవిధముగా వాడుకుంటాడో ఆ విధముగానే తగిన ఫలితాలను అనుభవిస్తాడు. ప్రభువు ఈ విధముగా చెప్పుచున్నాడు. నేను మీకనుగ్రహించిన స్వేచ్ఛా చిత్తముతో జీవమును మేలును మరియు ఆశీర్వాదమును ఎంచుకో. గాని మరణమును కీడును మరియు శాపమును ఎంచుకొనవద్దని ప్రేమతో ఆహ్వానించుచున్నాడు. దీనంతటిని బట్టి ఏది నిజమైన ఎన్నిక అవుతుంది?

**ద్వితి 30:20 చదువుడి. ఇక్కడ ప్రేమకు మరియు విధేయతకు మధ్యనున్న బంధము ఏమిటి? దేవునికి విశ్వాసులై యుండుటకు ఇశ్రాయేలు చేయవలసినదేమిటి? అవే నియమాలు మనకు కూడా నేడు ఏవిధంగా వర్తిస్తాయి?**

బుధవారం నవంబరు 17

## మీకు అంత కష్టమైనదికాదు

ఇశ్రాయేలు ప్రజలు వారి పాపముల విషయమై మారు మనసుపొంది, చెడు నడతలను విడిచిపెట్టినట్లయితే ఏమి జరుగుతుందని ద్వితి 30 ఆరంభములో చెప్పబడినది? వారికెట్టి ఆశ్చర్యకరమైన వాగ్దానములు చేయబడెను?

**ద్వితి 30:1-10 చదువుడి. వారు దేవునికి అవిధేయత చూపించినను ఆయన వారికి చేసిన వాగ్దానాలేమిటి? దీనిని బట్టి దేవుని కృపను గూర్చి మనకేమి అర్థమగుచున్నది?**

వినుటకు అది చాలా ఓదార్పును కలిగించే విషయమైయున్నది. దేవుడు ఆజ్ఞాపించిన వాటిని గైకొనకుండా ఉన్నను అది దేవునికి సమ్మతమే అని దాని అర్థము కాదు. విలువ తక్కువ కృపను దేవుడు అనుగ్రహించుటలేదు. ప్రజలు దేవుని యొక్క ప్రేమను చూచి దానికి తగినట్లుగ వారు స్పందిస్తూ ఆయనను తిరిగి ప్రేమించవలసియున్నది. ఆయనను ప్రేమించుట అంటే ఆయన ఏమి చెప్పెనో వాటిని గైకొనుచు విధేయులై జీవించడమని అర్థము.

**ద్వితి 30:11-14 చదువుడి. ఇక్కడ ఇశ్రాయేలీయులకు ప్రభువైన యెహోవా ఏమి చెప్పాడు? ఈ వాక్యాలలో ఉన్న ప్రధానమైన వాగ్దానమేమిటి? ఇదే వాగ్దానమును నూతన నిబంధనలో కూడా చూపించుచున్న వాక్యములు ఏవి?**

ఈ అద్భుతమైన భాష మరియు అందులో భావమును బట్టి పునర్విమర్శ చేసుకొనుటకు దోహదపడుతుంది. మిక్కిలి కఠినమైన విషయాలను గైకొనమని దేవుడు కోరుటలేదు. గ్రహించుటకు దేవుని ఆజ్ఞ కష్టమైనది మరియు మర్మముతో కూడినది కాదు. లేక దానిని అందుకొనుటకు అది బహు దూరమైనది కూడా కాదు. ఎవరో వేరొకరు తీసుకొని వచ్చి దానిని మనకిచ్చుటకు అది పరలోకములో ఉన్నది కాదు. లేక ఎక్కడో

సముద్రాలు దాటుకొని వెళ్ళి తీసుకొని వచ్చేదికాదు. అయితే ప్రభువు ఈ విధముగా చెప్పుచున్నాడు. "నీవు దానిననుసరించుటకు ఆ మాట నీకు బహు సమీపముగా నున్నది. నీ హృదయమున నీ నోటనున్నది" (ద్వితి 30:14).

అది మనకు బాగుగా తెలుసును కాబట్టి దానిని గురించి మాట్లాడగలము. అది మన హృదయములో ఉంది కాబట్టి దానిని మనము గైకొనాలి. అందుచే దానికి విధేయత చూపించలేకపోవుటకు కారణములేదు. "ఆయన ఆజ్ఞలన్నియు గైకొనుటకు అవకాశము కలిగియున్నవే"–ఎలెన్ జి వైట్, క్రీస్తు ఉపమాన పాఠములు, పుట 333.

వాస్తవానికి అపొ॥ పౌలు ఈ వాక్యములలో కొన్నిటిని ఎత్తి పట్టుకొని క్రీస్తునందు కలుగు రక్షణతో ముడి పెట్టెను. ఉదా: విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట అనే అంశమును ఈ వాక్యములను ఆధారము చేసుకొని బోధించెను. చివరికి ద్వితియోపదేశకాండములో దేవుని కృపను బట్టి ఆయనయందు విశ్వాసమున్న వారు జీవమును కోరుకున్నట్లయితే దానిని వారు పొందియున్నారు.

**నేడు ఆ తలంపులో ఏమైనా తేడా ఉందా?**

## గురువారం నవంబరు 18

## ఆరాధనకు సంబంధించిన ప్రశ్న

యెహోవా దేవునికిని, ఇశ్రాయేలీయులకును మధ్య ఉన్న నిబంధన బాంధవ్యములో ఆరాధన ఒక ప్రధానాంశమైయున్నది. ఇశ్రాయేలీయులకును వారి చుట్టూ ఉన్న ప్రపంచ దేశములకును ఉన్న ప్రధానమైన తేడా ఏమిటంటే విగ్రహారాధన ప్రపంచములో ఆరాధించబడుచున్న అబద్ద దేవుళ్ళు మరియు దేవతలను ఇశ్రాయేలీయులు దేశము ఒక్కటే వ్యతిరేకించి నిజ దేవునిని ఆరాధించుచున్నారు. విగ్రహారాధన చేసే దేశములు ఆరాధించుచున్న దేవుళ్ళు నిజముగా దేవుళ్ళే కాదు. "ఇదిగో నేను నేనే దేవుడను, నేను తప్ప వేరొక దేవుడు లేడు" (ద్వితియో 32:39).

ద్వితి 4:9; 8:19; 4:16 మరియు 30:17 చదువుడి. ఈ వాక్యములన్నింటిలో ఇవ్వబడిన సమానమైన హెచ్చరిక ఏమిటి? ఇశ్రాయేలు ప్రజలకు ఈ హెచ్చరిక ఎందువలన చాలా అవసరమైనది?

నేటి దినమువలెనె, కొన్ని వేల సంవత్సరముల క్రితము దేవుని యొక్క ప్రజలు వారి విశ్వాసమునకు విరుద్ధమైన సంస్కృతి మరియు పరిసరాల మధ్యన జీవించియున్నారు. అందువలన దేవుని ప్రజలు ఎల్లప్పుడు అప్రమత్తముగా లేక మెలకువతో జీవించాలి. లేనిచో ఈ లోకమార్గముల ప్రభావము వలన విగ్రహాలను మరియు ఇతర అబద్ద దేవుళ్ళను ఆరాధించే ప్రమాదములో వీరు కూడా చిక్కుకునే పరిస్థితి ఏర్పడవచ్చు.

ఏలయనగా మన దేవుడు రోషముగల దేవుడైయున్నాడు (ద్వితి 4:24; ద్వితి 5:9;

ద్వితి 6:15). మన సృష్టికర్తగ, విమోచకునిగ ఆయన ఒక్కడు మాత్రమే మన ఆరాధనకు యోగ్యుడు. ఈ విషయములో కూడా వేరొక మధ్య మార్గములేదు. మనకు జీవమును, మేలులను, దీవెనలను అనుగ్రహించు యెహోవా దేవుని ఆరాధించవలెను లేక మరణమును, చెడును మరియు శాపములను తీసుకొని వచ్చే ఏ ఇతర దేవుడినైనా ఆరాధించవచ్చు.

**ప్రకటన 13:1-15 చదువుడి. ఇక్కడ ఆరాధన ఏవిధముగా నిర్వహించాలని సూచించబడినది? అయితే ఇప్పుడు ఈ వాక్యాలను ప్రకటన 14:6-12లో ఉన్న వాక్యములతో పోల్చి చూసి, వాటి మధ్య నున్న తేడాను గమనించండి. అబద్ధ ఆరాధన గురించి ద్వితియోపదేశకాండములో ఇవ్వబడిన హెచ్చరిక ప్రకటన గ్రంథములో (నిజముగా ప్రకటనలోనే కాదు బైబిలంతటిలో) ప్రతిబింబిస్తున్నదా?**

ఇక్కడ సందర్భము వేరైనా అంశము మాత్రము ఒకే విధముగా ఉన్నది. ప్రజలు నిజదేవునిని ఆరాధించి మరియు జీవమును కలిగియుంటారా లేక వారు ఒత్తిడికి లొంగిపోయి, బహిరంగముగా కపటము లేక రెండు విధాలుగా కూడా నిజ దేవుని యొద్ద నుండి వారి విశ్వాసాన్ని మార్చివేసి విగ్రహాలపై పెట్టి మరణమును ఎదుర్కొంటారా? చివరికి దీనికి జవాబు ప్రతి హృదయములో ఉంటుంది. ఆయనను వెంబడించి తీరాలని పురాతని ఇశ్రాయేలును దేవుడు బలవంతము చేయలేదు. నేడు మనలను కూడా ఆయన బలవంతము చేయడు. (ప్రకటన 13)లో చూచినట్లు క్రూరమృగము మరియు అతని ప్రతిమ బలమును (బలవంతము చేయును) ఉపయోగించును. దీనికి విభిన్నముగా దేవుడు ప్రేమ ద్వారా పనిచేయును.

మనము నెమ్మదిగా మరియు యుక్తిగా యేసు యెడల మనకున్న భక్తిని వేరొక దేవునికి చెందే విధముగా తప్పిపోకుండా ఎట్లు జాగ్రత్త పడగలము?

## శుక్రవారం నవంబరు 19

## అదనపు అధ్యయనము

అప్పటివలెనే నేడు కూడా మనకు ఎన్నిక చేసే స్వేచ్ఛ యివ్వబడినది. ఇక్కడ ప్రధానమైన పదములు ఎన్నిక చేసుకొనుట, మరియు క్రైస్తత్వములో కూడా అనునవి. కొందరు క్రైస్తవులు మనము పుట్టకముందే కొందరు తప్పిపోయి శాశ్వతకాలము నరకములో కాల్చబడుటకు ముందుగానే నిర్ణయింపబడినట్లు నమ్ముతూ దానిని దైవ సంకల్పము అని బోధిస్తున్నారు. అయితే భవిష్యత్తులో మనము దేనిని ఎదుర్కొనబోవుచున్నామో, అది నేడు మనము తీసుకొనే స్వేచ్ఛానిర్ణయాన్ని బట్టి ఉంటుంది. మనకివ్వబడిన స్వేచ్ఛా నిర్ణయాధికారముతో జీవమును ఎన్నుకొనవచ్చును. మరియు మన ఎన్నిక ప్రకారమే చివరికి ఫలితము ఆధారపడి ఉంటుందని లేఖనములు బోధించుచున్నవి. ఈ విషయములో ఒకడు తప్పుడు నిర్ణయాన్ని తీసుకొనుట ద్వారా మరణమును ఎదుర్కొనవచ్చును. ఆ మరణము శాశ్వత మరణమే తప్ప ఎన్నటికి ఆరని అగ్నిగుండములో శాశ్వత కాలము కాల్చబడుట

కాదని తెలుసుకోవడం కూడా మంచిదే.

"ఏలయనగా పాపము వలన వచ్చు జీతము మరణము. అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసునందు నిత్యజీవము" (రోమా 6:23). నీతిమంతులు జీవమును పొందితే పాపులు మరణమును పొందుదురు, ఇశ్రాయేలీయులకు మోషే ఈవిధముగా ప్రకటించాడు.

"చూడుము. నేడు నేను జీవమును మేలును మరణమును కీడును నీ యెదుట ఉంచియున్నాను" (ద్వితి 30:15).

ఇక్కడ పేర్కొనబడిన మరణము, పాపము వలన వచ్చు జీతము మరణము అని ఆదాము మీద ప్రకటించిన మరణమునకు సూచించుట లేదు. ఆ మరణము మానవులందరూ పొందుదురు. అది మొదటి మరణము కాని ఇక్కడ సూచించబడిన మరణము నిత్యజీవమునకు బదులుగా వచ్చే నిత్యమరణమైయున్నది. -ఎలెన్ జి వైట్, మహా గొప్ప సంఘర్షణ పుట 544.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. మంగళవారం పాఠములో చర్చించినట్లు అవిధేయతకు దేవుడు ఇక్కడే మరియు ఇప్పుడే శిక్షను విధిస్తాడా లేక అవిధేయతను బట్టి ధర్మశాస్త్రమును మీరుట వలన పర్యవసానముగా శిక్ష వస్తుందా? లేక రెండూ కలుగుతాయా? ఈ అంశాలను ఏవిధముగా అర్థము చేసుకొనగలము?
2. పాపముపై విజయము సాధించుటకు దేవుని యొక్క శక్తి అందుబాటులో ఉంటుందనే విషయానికి సంబంధించి ఎలెన్ వైట్ చెప్పిన వాక్యములోని వచనాలు మనకు ఏమి బోధించుచున్నవి?
3. రోమా 10:1-10 చదువుడి. ఇక్కడ పౌలు ద్వితి 30:11-14లోని వాక్యాలను ఎంచుకొని వ్రాస్తున్నాడు. ధర్మశాస్త్రము గైకొనుట ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట లేక యేసునందున్న విశ్వాసము ద్వారా నీతిమంతులముగా తీర్చబడుదుమా అనే విషయాన్ని చూస్తున్నాము. ఎందుకు పౌలు ద్వితియోపదేశకాండములోని వాక్యములను ఎంచుకున్నాడు? రోమా 10:10లోని వాక్యమును చదవండి. పౌలు ఏవిషయాన్ని వివరిస్తున్నాడు?
4. మీరు జాగ్రత్తగా ఉండకపోయినట్లయితే మీ స్వంత సంస్కృతి సమాజము, మీ సొంత ప్రజల యొక్క భావజాలము ద్వారా తప్పుడు ఆరాధనలోనికి వెళ్ళిపోయే మార్గములేమిటి?

❖❖❖